## శ్రీ చైతన్య విద్యార్థుల

# ఇండస్ట్రియల్ విజిట్ విజయవంతం

**తిమ్మాపూర్ (మానకొండూర్):** తిమ్మాపూర్‌లోని శ్రీచైతన్య ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థుల ఇండస్ట్రియల్ విజిట్ విజయవంతం అయింది. కళాశాలకు చెందిన బీటెక్ ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ (ఈసీఈ) విభాగం మూడో సంవత్సరం చదువుతున్న విద్యార్థులు ఈ నెల 27న వరంగల్ జిల్లా హన్మకొండలోని ఆలిండియా టీవీ కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆయా కేంద్రాలలోని నియంత్రణ కక్ష్య ప్రసార కక్ష్య, స్టూడియోలో జరుగు ప్రక్రియలను ప్రత్యక్షంగా పరిశీలించారు. తక్కువ సామర్థ్యంతో ఉత్పన్నమయ్యే సిగ్నల్స్‌ను ఎక్కువ సామర్థ్యంగా మార్చగలిగే ప్రక్రియను ట్రాన్స్‌మిటింగ్ విభాగాలను వివరించారు. క్లాస్‌రూంలో నేర్చుకునే దానికన్న ప్రత్యక్షంగా పరిశీలించి చూస్తే అనుభవం వస్తుందన్నారు. ఇలాంటి విజ్ఞాన యాత్రలు విద్యార్థులకు భవిష్యత్తులో ఎంతో ఉపయోగ పడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ ముద్దసాని రమేశ్‌రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్‌వీ ఆర్ కె. చలం, జె సీతారాం, అధ్యాపకులున్నారు.



వరంగల్‌లోని దూరదర్శన్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న విద్యార్థులు

**ANDHRA JYOTHY 29-08-2013 DISTRICT EDITION**

# విజ్ఞానయాత్రలతోనే నైపుణ్యాల పెంపు



**వరంగల్ దూరదర్శన్ కేంద్రాన్ని సందర్శించిన శ్రీ చైతన్య విద్యార్థులు**

తిమ్మాపూర్, న్యూస్‌లైన్ : విజ్ఞానయాత్రలతో నైపుణ్యాలు పెంపొందుతాయని శ్రీచైతన్య విద్యా సంస్థల కరస్పాండెంట్ ముద్దసాని రమేశ్‌రెడ్డి తెలిపారు. శ్రీ చైతన్య ఇంజినీరింగ్ కళాశాల ఈసీఈ విభాగం విద్యార్థులు ఇండస్ట్రియల్ టూర్‌లో భాగంగా హన్మకొండలోని ఆల్ ఇండియా రేడియో కేంద్రం, టీవీ కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంచేందుకే ఈ టూర్లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. టూర్‌లో ప్రిన్సిపాల్ ఆర్‌వీఆర్‌కే చలం, ఈసీఈ హెచ్‌వోడీ జె.సీతారాం, అధ్యాపకులు వెళ్లారు.

**SAKSHI 29-08-2013 DISTRICT EDITION**